26.09_Thur-Tharanam 1-8.qxd 9/25/2024 5:49 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**గురువారం** సెప్టెంబర్ 26 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం – వర్ష
ఋతువుభాద్రపద మాసం – బహుళ పక్షం
తిథి:నవమి సా4.25 వరకువారం:గురువారం
(బృహస్పతివాసరే)నక్షత్రం:పునర్వసుదుర్ముహూర్తము:
ఉ9.52 – 10.40మరల మ2.40 – 3.28
అమృతకాలంబీరా1.33 – 3.10
రాహుకాలం:మ1.30 – 3.00
యమగండ/కేతుకాలం:ఉ6.00 – 7.30
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 25 వైఎస్ఆర్/కడప గురువారం 26 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 25 YSR/KADAPA Thursday, 26 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## అన్ని జిల్లాలకు ఎయిర్‌పోర్టు కనెక్టివిటీకి ఏర్పాట్లు

### మంత్రి లోకేశ్




విశాఖ: సెప్టెంబర్ 25 (తరణం బ్యూరో) ఏపీలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.పరిశ్రమలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రోత్సాహకాల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందని తెలిపారు. విశాఖ రీజియన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ విషయంలో రాష్ట్రంలో మంచి విధానం అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. అన్ని జిల్లాలకు ఎయిర్‌పోర్టు కనెక్టివిటీకి ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ హబ్‌గా విశాఖ రూపుదిద్దుకుంటోందని లోకేశ్ తెలిపారు.

## నిరుద్యోగ యువత డిమాండ్– సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి

### : సీఎం రేవంత్



హైదరాబాద్: సెప్టెంబర్ 25 (తరణం బ్యూరో)రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్–సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# భారత్–అమెరికా బంధం మరింత బలపడుతోంది

### శ్వేతసౌధం



ఇంటర్నెట్‌డెస్క్: సెప్టెంబర్ 25. (తరణం బ్యూరో)భారత్‌తో తమ బంధం నానాటికి బలపడుతోందని అమెరికా వెల్లడించింది. శ్వేతసౌధం రెగ్యులర్ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు బైడెన్ హయాంలో భారత్–అమెరికా సంబంధాలు ఏ దిశలో ప్రయాణించాయని పీటీఐ ప్రశ్నించింది.దీనికి నేషనల్ సెక్యూరిటీ కమ్యూనికేషన్ అడ్వైజర్ జాన్ కిర్బీ స్పందిస్తూ.. "సంక్షిప్తంగా మా బంధం గురించి చెప్పాలంటే 'బలంగా ఉంది.. మరింత బలపడుతోంది" అని వ్యాఖ్యానించారు. భారత్‌తో మా ద్వైపాక్షిక బంధం పటిష్ఠం కావడానికి బైడెన్ ఎంతో కృషి చేశారన్నారు. మా వ్యూహాత్మక బంధాన్ని గత క్వాడ్ సమావేశం సందర్భంగా అత్యున్నత స్థాయికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. భారత్‌తో మేం రక్షణ రంగంలోని వివిధ అంశాల్లో సంబంధాలను ఏర్పర్చుకోవాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇవి కేవలం భారత ప్రజలనే కాదు.. ఇండో–పసిఫిక్ మొత్తాన్ని సురక్షితంగా మార్చేస్తాయన్నారు. ఈ చర్చల్లో మోదీ చేర్చిన అంశాలను బైడెన్ అభినందించారన్నారు. "మోదీ ఆ ప్రాంతం (ఇండో పసిఫిక్) వద్దే ఉంటారు? ఆయనకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉంది. ఓ అద్భుతమైన ప్రజాస్వామ్య దేశానికి అధినేత. అందుకే.. బైడెన్ హయాంలో గర్వపడే అంశాల్లో భారత్‌తో బంధం బలోపేతం కూడా ఒకటి. ఇది కేవలం ఇరుదేశాల బంధం కాదు.. బలమైన ద్వైపాక్షిక అనుబంధం" అని వ్యాఖ్యానించారు. క్వాడ్ బృందంలో భారత్ వాస్తవిక సహకార భాగస్వామి అని కిర్బీ పేర్కొన్నారు. అది కేవలం భద్రతకే పరిమితం కాదని.. ఆర్థిక, టెక్నాలజీ, క్లీన్ ఎనర్జీ, అంతర్జాతీయ పెట్టుబడులు, ఇంకా చాలా అంశాలకు విస్తృతమైందన్నారు. క్వాడ్ సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మంచికి ఇదొక శక్తిగా నిలుస్తోందని, ఇండో–పసిఫిక్ ప్రాంతానికి సానుకూల ఫలితాలను అందిస్తుందని తెలిపింది. దాపరికం లేని అంతర్జాతీయ వ్యవస్థ, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. క్యాన్సర్‌పై మూకుమ్మడి పోరుకు సహకరించుకుంటామని తెలిపింది.

# భారత భూభాగాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం సరికాదు

### సుప్రీంకోర్టు



దిల్లీ: సెప్టెంబర్ 25 (తరణం బ్యూరో)భారత్‌లోని ఏ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం సరికాదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ మందలించారు.అది దేశ ప్రాదేశిక సమగ్రతకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఓ కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు సంబంధించి సుమోటో ప్రొసీడింగ్స్‌ను విరమించుకుంటూ సీజేఐ ఈవిధంగా స్పందించారు. న్యాయమూర్తి బహిరంగ క్షమాపణ చెప్పడంతో సుమోటో కేసును మూసివేస్తున్నట్లు తెలిపింది. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.ఇటీవల ఓ భూవ్యవహారానికి సంబంధించిన కేసులో హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద విచారణ చేపట్టారు. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోలుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమే కాక, ఈ కేసును వాదించిన మహిళా న్యాయవాది పైనా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారమంతా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది. కోర్టుల్లో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాల్సిన అవసరాన్ని జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే.

# హరియాణా రైతులకిచ్చిన హామీలు ఏమయ్యాయి

### ప్రధానికి కాంగ్రెస్ ప్రశ్నలు



చండీగఢ్: సెప్టెంబర్ 25. (తరణం బ్యూరో)త్వరలో హరియాణా లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలోనే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది.మోదీ సర్కార్‌పై హరియాణా ప్రజలు నమ్మకం కోల్పోయారని ఆరోపించింది. మూడు వ్యవసాయ సాగుచట్టాల రద్దు తర్వాత కేంద్రం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించింది.ఎన్నికల నేపథ్యంలో హరియాణాలో ప్రధాని మోదీ)పర్యటించనున్నారు. ఈనేపథ్యంలోనే ఆయనపై కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించింది. రైతుల జీవనంపై భాజపాకు ఉన్న విజన్‌ను వివరించాలని ప్రధానిని డిమాండ్ చేసింది. "2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయి..? వారి డిమాండ్లు తీరుస్తామని ఎక్కడికి వెళ్లారు..? మోదీ సర్కార్‌పై హరియాణా రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారు" అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేశ్ విమర్శించారు.మీ విజన్ ఏంటి..?"రైతులకు భాజపా ద్రోహం చేసింది. వారి గళాన్ని వినిపించేందుకు రైతులు మరోసారి వీధుల్లోకి రావాల్సివచ్చింది. వారిపై లాఠీచార్జ్ చేశారు. బాష్పవాయువులు ప్రయోగించారు. రైతుల సమస్యలను భాజపా ఎందుకు పట్టించుకోవడం లేదు.? వారి గౌరవప్రదమైన జీవనం, అభివృద్ధిపై భాజపాకు ఉన్న విజన్ ఏమిటి..?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కనీస మద్దతు ధరపై చట్టపరమైన హామీ ఇస్తుందన్నారు. రుణ మాఫీతో పాటు 30 రోజుల్లోగా పంట బీమా చెల్లిస్తుందని పేర్కొన్నారు.

# ఎర్రమట్టి దిబ్బల్లో పనుల నిలుపుదలకు హైకోర్టు ఆదేశం




విశాఖ: సెప్టెంబర్ 25. (తరణం బ్యూరో)జిల్లాలోని భీమిలి ఎర్రమట్టి దిబ్బల వద్ద పనుల నిలుపుదలకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఇక్కడి తవ్వకాలపై ఇటీవల ఉన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలైంది.జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్, మత్స్యకార నాయకుడు శంకర్ ఇందుకు సంబంధించి పిల్ దాఖలు చేశారు. దిబ్బలు తవ్వుతున్న ప్రదేశం వారసత్వ సంపద పరిధిలోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. అనుమతులు లేకుండా సొసైటీ పనులు చేస్తోందని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈక్రమంలో పనులు నిలపాలని జీవీఎంసీ, ఇతర సంబంధిత శాఖలకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.

# పండిట్ దీన్ దయాళ్ కి ఘన నివాళులు

## పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట. సెప్టెంబర్.25 (తరణం ప్రతినిధి)రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి సిద్ధాంతకర్త, అంతోదయ స్ఫూర్తి ప్రదాత ఆయన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమైన రాజకీయ నాయకుడు, తన చివరి శ్వాస వరకు భరతమాత సేవకే అంకితమై పని చేసిన గొప్ప మానవతావాది ఏకాత్మతా మానవతా వాళ్ళ సిద్ధాంతకర్త అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత ఆయన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు.సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి తొలి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి అని ఆంత్యోదయ ప్రేరణతో భారత సమగ్రాభివృద్ధికై కృషి చేసిన స్ఫూర్తిప్రదాత పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయులు అన్నారు. వారి స్ఫూర్తితోనే గతంలో వాజ్ పాయ్ ప్రభుత్వం గానీ నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం గానీ దేశంలో చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పనిచేస్తున్నాయని, దీనంతటికీ వారి స్ఫూర్తి ప్రధాన కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర



అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ, బిజెపి కిసాన్ మొ ర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. పాపయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి వి.వి రమణ, బిజెపి నాయకులు పెనిగలపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో కూడా బాలికలదే పై చేయి

## - బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 25(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ చదువుతోపాటు వివిధ రకాల క్రీడల్లో కూడా రాణించడం హర్షించదగ్గ విషయమని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (యస్.జీ.యఫ్.) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు నిర్వహించిన వివిధ రకాల క్రీడల్లో 26 మెడల్స్ సాధించిన ఘనత ఒక్క బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకే దక్కుతుందని అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలం మీట్ లో నిర్వహించిన కబడ్డీ అండర్ 17, అండర్ 14 నందు విన్నర్స్, వాలీబాల్ అండర్ 14 విన్నర్స్, అండర్ 17 రన్నర్స్, కో కో అండర్ 14 రన్నర్స్, బ్యాట్మెంటన్ అండర్ 17 రన్నర్స్, అండర్ 14 విన్నర్స్, అథ్లెటిక్స్ నందు 100, 200, 400, 800 మీటర్ల రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్, శాట్ పుట్, డిస్కస్ లాంటి క్రీడలకు మండలంలోని పలు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల తోపాటు తమ పాఠశాలకు చెందిన ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు మాత్రం 26 మెడల్స్ సాధించడం బాలికల పాఠశాలకే గర్వ కారణమని ప్రధానోపాధ్యాయులు నిర్మలాదేవి పేర్కొన్నారు. విద్యార్థినిల వెన్నంటే ఉండి



చదువుతో పాటు ఆట పాటల్లో రాణించడానికి పి.డి. పుష్పలత కృషి సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి పాఠశాల ఉపాధ్యాయనుల కృషి, పట్టుదల ఉ ఒదన్నారు. 26 మెడల్స్ సాధించిన విద్యార్థినుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయునులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయుడంలో ఎన్డీఏ కూటమి విఫలం

## రాయచోటిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన:థాలి బజావో!

అన్నమయ్య సెప్టెంబర్ 25( తరణంబ్యూరో )రాష్ట్రం లో టిడిపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు,అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'థాలి బజావో" నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన నూరు రోజులు దాటిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో కరపత్రాలు పంచి పెట్టి,ప్రజలకు మాయ మాటలు చెప్పి, అధికారాన్ని చేపట్టాక టిడిపి, జనసేన, బిజెపి అగ్రనాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు కూటమి ప్రభుత్వం మోసం చేయడం అన్యాయమన్నారు.ఎన్నికల హామీలను పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు అమలు చేస్తుంటే మన కూటమి ప్రభుత్వం ద్రపోతుందని విమర్శించారు.సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు




గాజుల భాస్కర్ తో పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలు, మదనపల్లి పట్టణ అధ్యక్షుడు రెడ్డి సాహెబ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, డిసిసి మహిళా అధ్యక్షురాలు గోసాల దేవి, డిసిసి చీఫ్ సెక్రెటరీఅమీర్ లు ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు రాయచోటి చెన్న కృష్ణ, సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, దర్బార్, మహమ్మద్ అలీ ఖాన్, మహ్మద్ రఫీక్, సద్దాం, నాయబ్ సాబ్ ,రియాజ్,షఫీ, రవి, శివకృష్ణ, వెంకటాద్రి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ జిల్లాపై కక్షసాధింపుచర్య ముఖ్యమంత్రి చంద్రబాబు మానుకోవాలి

## -కడప యువత అవకాశాలను దెబ్బతీసే జీవో నంబర్ 56ను రద్దు చేయాలి.

## -గ్రేటర్ రాయలసీమ విద్యార్థి, యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్.

కడప , చిన్న చౌక్, సెప్టెంబరు -25-(తరణం విలేఖరి)-వైఎస్సార్ జిల్లాపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ కక్షసాధింపుచర్య మానుకోని మొన్న మెడికల్ కాలేజ్ రద్దు కోసం, ఈ రోజు టెక్నాలజీ పార్క్ లకు సంభందించిన జీవో నంబర్ 56ను రద్దు చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు.కడపలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని కొప్పర్తి సెజ్లో కేంద్రం కేటాయించిన ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ను అమరావతి తీసుకెళ్లి కడప యువత అవకాశాలను దెబ్బతీసే జీవో నంబర్ 56ను తీసుకు రావడం



దారుణమన్నారు. గత ప్రభుత్వంలో కొప్పర్తి నార్త్ బ్లాక్లో 19.5 ఎకరాల్లో టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. ప్రభుత్వం మారగానే కొప్పర్తికి మంజూరైన టెక్నాలజీ సెంటర్ను సీఆర్డీఏ పరిధిలోకి తీసుకెళ్తూ జీవో జారీ చేయడం కక్షపూరిత రాజకీయానికి నిదర్శనం అన్నారు. టెక్నాలజీ పార్క్ వల్ల యువతకు స్కిల్ ట్రైనింగ్, ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్ నైపుణ్యతకు పునాది అన్నారు. గతంలో చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర%లో హైదరాబాద్ అభివృద్ధిచేసి రాయలసీమ ప్రాంతం అభివృద్ధిని విస్మరించారన్నారు. ఇప్పుడు మళ్ళీ అమరావతి ప్రాంత అభివృద్ధికోసం కడపకు కేటాయించిన టెక్నాలజీ పార్క్ను తరలించడం రాయలసీమ యువత అవకాశాలను దెబ్బతీయడమేనని మండిపడ్డారు. జీవో నంబర్ 56ను విడుదల చేసిన చంద్రబాబు దానిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవాలు జరుపుకున్న కూటమి నాయకులు




లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 25 తరణం విలేఖరి మండలం జడ్పిటి హైస్కూల్ నందు బిజెపి కృష్ణయ్య అధ్యక్షతన హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు టిడిపి ప్రచార కార్యదర్శి విశ్వనాథ్ వీరు స్కూల్ పిల్లలకు అలాగే అక్కడి వచ్చిన నాయకులకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గురించి ఆయన బాల్యం చదువులు విషయం అలాగేసమాజ సేవ ఏకత్వం మానవత్వమని ఇలాంటి మహనీయులు పుట్టిన దేశంలో మనం పుట్టడం గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. డాక్టర్ షఫీ నాయక్,జై చంద్ర నాయుడు, హరి పుల్ల, స్కూల్ చైర్మన్ విజయ మోహన్, మద్దుల రామచంద్రయ్య,నాగరాజు, విజయ భాస్కర్, ముబారక్, బిజెపి గంగయ్య మసూద్, జెకె రెడ్డి, షేక్ అహ్మద్, పండిట్ దీన్ దయాల్ ఉత్తమ ఉపాధ్యాయుడని అలాగే సమాజ సేవకుడని ఇలాంటి మహనీయుడు విషయాలు తెలుసుకోవడం సమాజం కు ఎంతో అవసరమని శత జయంతి ఉత్సవాలు ఆనందదాయకమని అన్నారు

# మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరం

## -మాగుంట సభ్యులకి ప్రగాడ సానుభూతి

## -రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు సెప్టెంబర్ సెప్టెంబర్ 25(తరణం బ్యూరో )పార్లమెంటు మాజీ సభ్యురాలు మాగుంట పార్వతమ్మ మృతి పట్ల రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరమని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పార్వతమ్మ మరణం నెల్లూరు, ఒంగోలు వాసులకు ప్రత్యేకంగా కావలి వాసులకు తీరని లోటన్నారు. ప్రజానేతగా, వివాదరహితులుగా, సౌమ్యులుగా రాజకీయాల్లో వారు పేరు గడించారని తెలిపారు. భర్త మరణంతో పార్వతమ్మ ఆకస్మికంగా రాజకీయాల్లోకి వచ్చినా అనతి కాలంలోనే ప్రజాదరణ పొందారన్నారు. మాగుంట పార్వతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని మంత్రి నారాయణ అన్నారు.

# మాగుంట పార్వతమ్మ కన్నుమూత



నెల్లూరు సెప్టెంబర్ 25(తరణం బ్యూరో )మాజీ పార్లమెంటు సభ్యులు , ప్రముఖ వ్యాపార వేత్త స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి సతీమణి , పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, వదిన మాగుంట పార్వతమ్మ (77) సెప్టెంబర్ 25 తెల్లవారుఝామున చెన్నైలో తుదిశ్వాస విడిచారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతున్నారు. ఆదివారం ఆమె పరిస్థితి విషమించడంతో చెన్నైలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఈ ఉదయం ఆమె కన్ను మూసారు. పార్లమెంటు సభ్యురాలిగా,శాసన సభ్యురాలిగా పార్వతమ్మ పలు హొదాలలో ప్రజలకి తమ సేవలందించారు. మాగుంట సుబ్బరామరెడ్డి దివంగతుల్కెన తరువాత 1996లో తొలిసారిగా ఆమె రాజకీయ రంగప్రవేశం చేసి లోక్ సభ సభ్యురాలిగా ఎంపికయ్యారు. ఆ తరువాత 2004లో ఆమె కావలి నియోజకవర్గం నుండి శాసనసభ్యురాలిగా ఎంపికయ్యారు. అంత్యక్రియలు :ఆమె పార్థివ దేహాన్ని ఈ రోజు మధ్యాహ్నం 2గంటలకి నెల్లూరు , సరస్వతి నగర్ లోని ఆమె స్వగృహానికి తీసుకురానున్నారు. అభిమానుల సందర్శనార్థం రేపు అంటే సెప్టెంబర్ 26 వ తేదీ మధ్యాహ్నం వరకు వారి స్వగృహంలో ఉంచుతారు. గురువారం సాయంత్రం 3గంటలకి అక్కడి నుండి వారి అంతిమయాత్ర బయలుదేరుతుందని "మాగుంట కుటుంబసభ్యులు" తెలిపారు.

26.09_Thur-Tharanam 1-8.qxd 9/25/2024 5:49 PM Page 3



# భూమిపై సమస్త జీవకోటి మనుగడకు నీరే ఆధారం

**-ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధానాచార్యులు జి. రవీంద్రనాథ్.**



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -25-(తరణం విలేఖరి)-భూమిపై సమస్త జీవకోటి మనుగడకు నీరే ఆధారమని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధానాచార్యులు జి. రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం కడప నగరంలోని ఫాతిమా కాలేజ్ దగ్గరగల కె సి కెనాల్ నందు 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి ఆదేశాల మేరకు ఎన్.సి.సి క్యాడెట్లచే పునీత్ సాగర్ అభయాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ నీలయ్య మాట్లాడుతూ మన చుట్టూవున్న చెరువులు, కాలువలు, నదీజలాలలో నీరు కలుషితం కావడంవల్ల మనుషులు, జంతువులు అనారోగ్యాలకు గురికావడం జరుగుతున్నదని అన్నారు. అంతేకాకుండా ఈ కలుషితమైన నీటిని వ్యవసాయానికి వినియోగించడం వలన ఆహార పంటలు కూడా కలుషితం అవుతున్నాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్లాస్టిక్ వ్యర్థాలను, నిరుపయోగ వస్తువులను నీటిలోవేసి కలుషితం చేయకుండా, నీటి ప్రవాహాలకు ఎటువంటి అడ్డంకి లేకుండా చూడాలని అన్నారు. ఇందులో భాగంగా కళాశాల ఎన్.సి.సి క్యాడెట్లచే కె సి కెనాల్ పరిసరాలను పరిశుభ్రపరచడంతో పాటు నీటిలో పారవేసిన చెత్తచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను మరియు ఇటీవల నిమజ్జనం చేసిన వినాయక విగ్రహ శకలాలను తొలగించడం జరిగింది.

# పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు

**-బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ కే రామచంద్రారెడ్డి**

చక్రాయపేట సెప్టెంబర్ 25 ( తరణం విలేకరి)చక్రాయపేట మండలం సురభి నాగులగుట్టపల్లి గ్రామీణ గ్రంథాలయంలో భారతీయ జన సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు బిజెపి సిద్ధాంతకర్త పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ 108వ జన్మదిన సందర్భంగా ఘనముగా ఉపాధ్యాయ వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా పుష్పాంజలి ఘటించి దీన దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలు అలంకరించి నివాళులర్పించారు . ప్రపంచ మేధావులలో ఒకరుగా గుర్తింపబడ్డ భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి ఏకాత్మగా మానవ వాదాన్ని సర్వ ధర్మ సమ భావాన్ని రచించిన అపర మేధావి భారత మాజీ ప్రధాని వాజ్పేయి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ సిద్ధాంతాన్ని గురించి ప్రజా పోరాటం గురించి నేర్పించిన గురుతుల్లులు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ అఖిలభారత బిజెపి జనసంగ్ అధ్యక్షులుగా విశేష సేవలు అందించారు. నీతికి నిజాయితీకి నిలువెత్తు ఆదర్శంగా జీవించారు వారికి ఘనంగా చక్రాయపేట మండల బిజెపి కమిటీ తరపున నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ కే



రామచంద్రారెడ్డి బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోము దశరథ రాయలు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి మండల బిజెపి కార్యదర్శి వల్లూరు సదాశివరెడ్డి ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ

**-గృహ వినియోగదారులు మాత్రమే వర్తిస్తుంది..**
**సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యువజన**
**పథకం కరపత్రాలు ఆవిష్కరించిన**
**కలెక్టర్ ఆనంద్**
**జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ**

నెల్లూరు సెప్టెంబర్ 25తరణం బ్యూరో )ప్రభుత్వ సబ్సిడీతో గృహాలకు ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ నెలకొల్పుటకు పీఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలీ యోజన కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది అని కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ నందు పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు లో రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వ రాయతీ ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. గృహవినియోగదారులకు ప్రభుత్వం సోలార్ రూఫ్ టాప్ ప్లాట్ సామర్థ్యం ఒక కిలోవాటుకు నెలకు 120 యూనిట్ల చొప్పున వినియోగదారునికి ఏడాదికి ఎనిమిది వేల రూపాయలు, రెండు కిలో వాట్లకు నెలకు 240 యూనిట్స్ చొప్పున వినియోగదారులకు ఏడాదికి రూ.20000, మూడు కిలో వాట్లకు నెలకు 360 యూనిట్లు చొప్పున వినియోగదారానికి ఏడాదికి 32,400 ఆదా అవుతుంది అని తెలిపారు. కిలో వాట్ కింద 30000 వేలు, రెండు కిలో వాట్స్ కింద 60000 వేలు,మూడు కిలోవాట్ కు 78,000 వేలు ప్రభుత్వ సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సోలార్ రూఫ్ టాప్ గురించి వినియోగదారునికి అందరికీ తెలిసేలా అవగాహన



సదస్సులు ఏర్పాటుచేయాలన్నారు.అదేవిధంగా ప్రజలు,వివిధ శాఖల ఉద్యోగులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు . సమావేశంలో ప్రభుత్వ కార్యాలయాలు భవనాల మీద సోలార్ రూఫ్ టాప్ నెలకొల్పు అంశాలపై చర్చించారు.పథకం అమలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు 1232 అప్లికేషన్లు సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకం పాంప్లెట్లను కలెక్టర్, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ ఆవిష్కరించారు.విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా వినియోగదారులు మరియు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యుత్ శాఖ వారు ఏర్పాటుచేసిన పోస్టర్స్ ను మరియు పాంప్లెట్లను జిల్లా కలెక్టర్ గారు మరియు జెడ్పీ చైర్మన్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ , జెడ్పి సీఈఓ కన్నమ నాయుడు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ. వి.విజయన్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి , బాలచంద్ర , శ్రీధర్ నెడ్ క్యాప్ దుర్గాప్రసాద్, నెడ్ క్యాప్ పి.డి. కృష్ణా రెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ నుంచి అబ్దుల్ ఏఎలెడిఎం, నెడ్ క్యాప్ జె.ఎం.అబ్దుల్ షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే**
**కఠిన చర్యలు తప్పవు**
**కుటుంబ పరిస్థితి ఒక్కసారి ఆలోచించి**
**వాహనాలు నడపాలి**
**రాయచోటి ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి**




అన్నమయ్య సెప్టెంబర్ 25( తరణం బ్యూరో) వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని రాయచోటి ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి ఏర్పాటు చూశారు.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్క విద్యార్థి లైసెన్స్ ,వాహనాల కు సంబంధించిన కచ్చితమైన రికార్డులను కలిగి ఉండాలన్నారు.

అదేవిధంగా మద్యం తాగి వాహనాలను నడపడం,అతివేగంగా వాహనాలను నడపడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. ప్రతిఒక్కరూ తమ కుటుంబాలు పరిస్థితి ఒక్కసారి ఆలోచించి వాహనాలు నడపాలన్నారు. అప్పుడే ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహిస్తా రన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టరుగా ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్

**శుభాకాంక్షలు తెలిపిన టిడిపి**
**నాయకులు, కార్యకర్తలు.**

మదనపల్లె సెప్టెంబర్ 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టరుగా అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోట పట్టణానికి చెందిన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ నియమితు లయ్యారు. తెలుగుదేశం పార్టీకి నిస్వార్థంగా పనిచేసి, పార్టీ అప్పగించిన వివిధ రకాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినందులకు, ఆమె సేవలకుగాను పార్టీ అధిష్టానం ఈ పదవిని అప్పగించింది. ఈ సందర్భంగా బుధవారం ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా పనిచేస్తున్న తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులకు, ఇందుకు సహకరించిన స్థానిక నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని,సివిల్ సప్లయ్స్ నందు ప్రజలకు చేసే అవకాశం లభించిందం ఆనందంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టరుగా నియమితులైన



ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ కు పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# మదనపల్లె పాత్రికేయుల సంక్షేమానికి సంపూర్ణ మద్దతు

**సీనియర్ పాత్రికేయులు కలకడ వేణుగోపాల్**
**కలకడ నిఖిల్ కృష్ణ సాయి**



మదనపల్లి సెప్టెంబర్ 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామని సీనియర్ పాత్రికేయులు కలకడ వేణుగోపాల్, కలకడ నిఖిల్ కృష్ణా తెలిపారు. బుధవారం ది మదనపల్లె ప్రెస్క్లబ్ ఏర్పాటును స్వాగతిస్తూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారికి ది మదనపల్లె ప్రెస్క్లబ్ అధ్యక్షులు ఎన్.రవీంద్ర, ప్రధాన కార్యదర్శి యుగంధర్ సభ్యత్వాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ది మదనపల్లె ప్రెస్క్లబ్ గౌరవ అధ్యక్షులుగా కలకడ వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులుగా కలకడ నిఖిల్ కృష్ణ సాయి లకు అవకాశం కల్పించాలని సభ్యులు తీర్మానించారు. ది మదనపల్లె ప్రెస్క్లబ్ ఏర్పాటు ద్వారా మదనపల్లె పాత్రికేయులకు అన్నివిధాలా అండగా వుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా న్యూస్ నౌ ఛానల్ నిర్వహకులు నిఖిల్ కృష్ణ సాయి ప్రెస్క్లబ్ నిర్వహణ కోసం రూ.5116 రూపాయలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహాన్యూస్ మోహన్, సీనియర్ జర్నలిస్టు కరీముల్లా, సుధాకర్, ఆనంద్, రామశేషు, శ్రీనివాసులు రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, నానబాల కుమార్, అశోక్, మాధవ, హరిప్రసాద్, సలామత్, మణి, లక్ష్మీపతి లు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సిద్ధవటం సెప్టెంబర్ 25, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్ నాయుడు,ఉపసర్పంచి ప్రతినిధి నాగం నరసింహారెడ్డి లు అన్నారు.పెద్దపల్లి సచివాలయం నందు బుధవారం మండల ప్రత్యేక అధికారి జయసింహ అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో జరిగిన అభివృద్ధి నెరవేర్చిన హామీల గురించి ప్రజలకు వివరించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం అయినది అన్నారు ప్రజలకు నిద్ర లేకుండా చేసిన" ల్యాండ్ టైటిల్ యాక్ట్ "ను రద్దుచేసి ప్రజల ఆస్తులను భద్రత కల్పించారు నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులకు భర్తీ చేయడం సంతోషమన్నారు ఇటీవల విజయవాడ నగరంలో వరదల్లో ప్రజలు విలవిలలాడుతున్నప్పుడు పది రోజులు పాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాపాడుకున్నారు మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు



ప్రజలకు వివరిస్తూ పెంచిన పింఛన్ల గురించి ప్రజలకు వివరించారు టిడిపి నేత పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు కావడంతో ఇది మంచి ప్రభుత్వము అనే కార్యక్రమం జరుపుకోవడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, హౌసింగ్ ఏఈ చెన్నయ్య,ఆర్ డబ్ల్యూ ఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శివయ్య, శ్రీకర్, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు

# పొలం పిలుస్తోంది ద్వారా వ్యవసాయ ఉద్యానవన సేరీ కల్చర్ పశుసంవర్ధక మార్కెటింగ్ శాఖలు యిచ్చే రాయితీలు రైతులు సద్వినియోగం చేసుకోండి

## వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి
## -రైతులు పాసు పుస్తకాలను అడంగల్ లో, వన్ బి లో చేర్చండి..
## -కలిచేడు రైతులు గోడు పట్టించుకోండి..




నెల్లూరు సెప్టెంబర్ 25(తరణం బ్యూరో)సైదాపురం మండలం లో పొలం పిలుస్తోంది ద్వారా వ్యవసాయ ఉద్యానవన సేరీ కల్చర్ పశుసంవర్ధక మార్కెటింగ్ శాఖలు యి చ్చే రాయితీలు పై ప్రభుత్వం ఆదేశాలు తో రైతుల కు అవగాహన సదస్సు లను సైదాపురం వ్యవసాయాధికారిణి పి హైమావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలం లోని తుమ్మలతలు పూరు , కలిచేడు గ్రామాలలో రైతు లకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో తుమ్మలత లుపూరు లో రైతులు వ్యవసాయ ట్రాక్టర్ లు యంత్రాలు బోర్ లు కావాలని కోరారు.కలిచేడు లోని రైతులు 2018 సంవత్సరం నుండి తమ కు ఒన్ బి ఆడంగల్ లు రాకుండా ఎప్పుడో అబాలిష్ అయి పోయిన యినామ్ ను పట్టాదారు అనుభవదారుకాలంలో రైతుల పేర్లు ఎత్తేసి యినాం పదాన్ని అప్పటి తహశీల్దార్ మునిలక్ష్మి తన స్వహస్తాలతో చేర్చారని రైతులు సమావేశం దృష్టికి తెచ్చారు.2010 సంవత్సరంలో రిసర్వే లు పూర్తయ్యి గ్రామసభలు జరిగినా పట్టాదారు పాసుపుస్తకాలు యివ్వ బోయే సమయం లో అప్పటి జేసీ సౌరబ్ గౌర్ పదోన్నతి తో బదిలీ కావడం ఉన్న తహశీల్దార్ అనారోగ్యం తో సెలవుల్లో వెళ్ళడం తో రైతుల సమస్య నిలిచి పోయిందని రైతులు అధికారులకు విన్న వించారు.2023 లో కూడా మళ్ళీ సర్వే వెరిఫికేషన్ చేశారు కానీ అది ముందుకు సాగక రైతులంయిబ్బందిపడుతున్నామన్నారు. గ్రామ భూమి విషయం లో ఎలాంటి యిబ్బంది లేకున్నా కూడా మీ భూమి అన్ లైన్ లో సర్వే వారీగా రైతుల పేర్లు ఆడంగల్ ఒన్ బి లో ఎందుకు ఇంప్లిమెంట్ చేయకుండా తాత్సారం చేస్తున్నారో అధికారుల దృష్టికి తీసుకు పోయి మా భూముల రైతులకు ప్రభుత్వ పథకాలు అమలు జరిగేలా సహాయం చేయాలని మా తరపున ఉన్నతాధికారుల కు పరిష్కారం చేయాలని రైతులు కోరుతున్నారని తెలియజేయమని కోరారు.అలాగే ధాన్యం స్టోరేజ్ కు గోడౌన్ ను కల్లో ధాన్యం అరబెట్టు కోవటానికి ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం చూపించాలని రైతులు కోరారు.పొలాలకు వెళ్ళే మెటల్ రోడ్డు ను నిర్మాణం చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళారు. ఈ కార్యక్రమం లో ఎం పి పి పొలుగోటి పెంచలమ్మ,సర్పంచ్ సుర్తాని సురేష్ బాబు, కలిచేడు నాయకులు మేకల లోకేష్,గుమ్మడి రంగయ్య,మన్నారపు పెంచల సుదీర్,పెనమల పెంచలయ్య,బిల్లు వినోద్ ,పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ జిలానీ బేగ్ ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో స్వర్ణాంధ్ర పోటీలు

## - 27న కాంప్లెక్స్ స్థాయి
## - 28న మండలస్థాయి
## - ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి జి వెంకటసుబ్బయ్య



ఒంటిమిట్ట సెప్టెంబరు 25 తరణం విలేఖరి స్వర్ణాంధ్ర 2047 పథకంలో భాగంగా పాఠశాల విద్యా డైరెక్టర్ వి విజయరామరాజు ఆదేశాల అనుసారం మండల పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లోని ఆరు నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్వర్ణాంధ్ర సాధించడానికి రాబోవు ఐదు సంవత్సరాలలో విద్యారంగంలో తీసుకోవలసిన సంస్కరణలు అనే అంశంపై వివిధ స్థాయిలలో వ్యాసరచన, వకృత్వం, డిబేటింగ్ పోటీలు నిర్వహించబడునని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి జి వెంకటసుబ్బయ్య తెలిపారు, సెప్టెంబరు 25 తేదీన పాఠశాల స్థాయిలో వ్యాసరచన, డిపెట్ నిర్వహించాలి. ఆయా పాఠశాలలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికి కాంప్లెక్స్ స్థాయి పోటీలు నిర్వహించబడును. కాంప్లెక్స్ స్థాయిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలో పోటీలు నిర్వహించబడును. 27న స్కూలు కాంప్లెక్స్ స్థాయి, 28న మండలస్థాయి, 29న జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించబడతాయన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అలుపెరగని సైనికుడు

## చేనేత రంగం లో స్కిల్ డెవలప్మెంట్
## ట్రైనర్గా అంతరాష్ట్రాలలో సేవలు
## పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహణ లో కీలక పాత్ర
## రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మి శెట్టి పురుషోత్తం



మదనపల్లి సెప్టెంబర్ 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అలుపెరగని సైనికుడు గా మాజీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ మరియు రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మి శెట్టి పురుషోత్తంఅహర్నిశలు సేవలు అందిస్తున్నారు. గత రెండున్నర దశాబ్దాలుగా పార్టీ కోసం అనేక పోరాటాలు చేస్తూ, చేనేత కార్మికులకు, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు వారదిగా నిలిచారు. అలాగే మదనపల్లి పట్టణం లో 34, 35, 1,2,4 వార్డు లలో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తూ, ప్రజలతో మమేమకై, పార్టీ కి కంచు కోట గా మార్చారు. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ అధికారం లో వున్నా, ప్రతి పక్షం లో ఉన్న నమ్మిన పార్టీ సిద్ధాంతాలకు లోబడి ఎన్ని సమస్యలు, కష్టాలు ఎదురైన ఎదురోడ్డి నిలబడ్డాడు. అంతే కాకుండా సిల్క్ టౌన్ గా పేరు గాంచిన నీరు గట్టు వారి పల్లె లో చేనేత రంగానికి, కార్మికులు కు అండగా నిలిచి 2009 సంవత్సరం లో 1860 మందికి ముద్రా లోన్లు అందించారు. అదే విధంగా 2010 సంవత్సరం లో 8750 మందికి కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డు లు పంపిణీ చేశారు. చేనేత క్లస్టర్ నందు డిజైనర్ గా, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్గా విశేష సేవలు అందించారు. వినియోగదారుల అభివృద్ధికి తగ్గట్టుగా చేనేత రంగం లో పోటీ పడి మనుగడ సాగించాలంటే నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా చేనేత కార్మికులకు ప్రావీణ్యం పెంచారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, అనంతపురం, కడప, నెల్లూరు మరియు కర్ణాటక రాష్ట్రంలో చిక్మంగళూర్, చిక్బల్లాపూర్, చింతామణి, వైయస్ ఎన్ కోట, తెలంగాణ రాష్ట్రంలో పోచంపల్లి తో పాటు వివిధ ప్రాంతాలలో పర్యటించి నైపుణ్య శిక్షణను అందించారు. చేనేత రంగం లో జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రత్యేకంగా సేవలు అందించిన ఘనత ఈయనకే దక్కుతుంది. చేనేత డిపార్ట్మెంట్ లో ఐదు సంవత్సరాలు సేవలు అందించి 2014 ఎన్నికల సమయం లో ఏపి ముఖ్య మంత్రి గా చంద్రబాబు ను చేసుకోవాలనే ఆశయం లో పదవికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాలోకి వచ్చారు. అప్పటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజల్లోనే వుంటూ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించడం లో క్రియా శ్రీలక పాత్ర పోషించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోను ప్రతిపక్ష వైకాపా కు గట్టిపట్టున్న వార్డు లోనూ టిడిపి అత్యధికగా ఓట్లు వచ్చేలా చేసి, పార్టీ విజయానికి అండగా నిలిచారు. పార్టీ అంటే ప్రాణంగా, పార్టీ అధినేత మాటే వేదంగా, వారి పిలుపు మేరకు 25 ఏళ్లకు పైగా పార్టీ కోసం నిస్వార్థం గా సేవలు అందిస్తూన్నారు బొమ్మిశెట్టి పురుషోత్తం. పార్టీ నాయకులతో కలసి ప్రయాణం చేస్తూ, కార్య కర్తలను సమన్వయం చేసుకొంటూ, ప్రజలతో మమేకమవుతూ పార్టీ కార్యక్రమాలు ప్రజల్లో కి విస్తృతంగా తీసుకెళ్ళ దానికి యుద్ధ సైనికుడై ముందుకు సాగుతు అందరి ఆధరాభి మానాలు చురగొన్నారు బొమ్మిశెట్టి పురుషోత్తం.

# మంచి ప్రభుత్వానికి మద్దతు తెలపండి

## - మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి





బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 25(తరణం విలేఖరి) :ఏ ప్రభుత్వాలు వచ్చినా మంచి ప్రభుత్వానికే ప్రజలు మద్దతు ఇవ్వాలని మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం మండలంలోని మల్లెపల్లె, ముడుమాల పంచాయతీలో బుధవారం ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. అలాగే ప్రభుత్వం చేస్తున్న పనుల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంగముని రెడ్డి మరియు ఉపాధి హామీ ఏపీవో హరికృష్ణ, మల్లెపల్లె సర్పంచ్ చిలమల నారాయణ, ముడుమాల సర్పంచ్ మునిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, ముడుమాల పోలిరెడ్డి, మేకల సుధాకర్, పోతులూరయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాగయ్య, మస్తాన్, రామాంజనేయులు, నరసింహులు, బాలయ్య, మాజీ ఎంపీటీసీ రమేష్, రమణయ్య, సురేంద్ర మరియు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





అన్నమయ్య సెప్టెంబర్ 25( తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పేదల భూములన్ని కొంతమంది బడా నాయకులు ఆక్రమించుకున్నారని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెట్టడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె రాయచోటి రాజంపేట నియోజక వర్గాలలో భూ ఆక్రమణలు ఎక్కువగా జరిగాయని వీటిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఎవరు కూడా భూ సమస్యలతో బాధపడకూడదని భూ బాధితుల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

# పోలేరమ్మ అమ్మవారికి విశేష పూజలు

## గ్రామస్తులు



నెల్లూరు సెప్టెంబర్ 25(తరణం బ్యూరో )రాపూరు మండలంలోని కొలువై ఉన్న పోలేరమ్మ అమ్మవారికి గ్రామస్తులు బుధవారం ఐదోవ వారం విశేషాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# తిరుమల ప్రసాదం లడ్డు అపవిత్రం చేసిన వ్యక్తుల్ని కఠినంగా శిక్షించాలి

### ఉమ్మడి జిల్లా తెలుగుదేశం నాయకులు కొండాజి సాయి ప్రసాద్




నిర్మల్ సెప్టెంబర్ 25(తరణం బ్యూరో ) కలియుగ ఆరాధ్య దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డూను అపవిత్రం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు తెలుగుదేశం నాయకులు కొండా జి సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు గత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుమల తిరుపతిని కావాలనే దెబ్బతీయడానికి కుట్ర పన్నాడని ఆరోపించారు హిందువుల మనోభావాలను మత విశ్వాసాలను మంటగలిపిన వ్యక్తులు ఎంతటి వారైనా శిక్షించాలని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఒక ప్రకటనలో కోరారు సనాతన ధర్మం కోసం పీఠాధి మఠాధిపతులు హిందూ సమాజం ఏకం కావాలని కొండా జి సాయి ప్రసాద్ పిలుపునిచ్చారు తిరుమల తిరుపతి దేవాలయంలో అన్య మతస్తులకు ఉద్యోగాలు ఇవ్వడం పొరపాటున హిందూ ధర్మాన్ని పాటించేవారికి ఉద్యోగాలు ఇవ్వాలని ఇప్పటికీ అన్యా మతస్తులు విధుల్లో ఉంటే వారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు

# మేదరి సంఘం అధ్యక్షులు కొంటూ ముకుందంని పరామర్శించినబీసీ రాష్ట్ర అధ్యక్షులు..భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (తరణం ప్రతినిధి):మేడ్చల్ జిల్లా మేదరి సంఘము, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొంటూ ముకుందం ఊపిరి తిత్తుల్లో నీరు చేరడం వల్ల అనారోగ్య పాలై కాంటినెంటల్ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న బీసీ నాయకులు కొంటూ ముకుందంని పరా మర్శించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కొంటూ ముకుందం తొందరగా కోలుకోవాలని భగవంతుని వేడుకంటూ వారు నిండు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషానందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు మరి ఎంతోమంది బీద బడుగు బలహీన వర్గాలకు బీసీల పట్ల పోరాటం చేస్తున్న కొంటూ ముకుందామన్న ఇంకా ముమ్ముందు బీసీ ఉద్యమానికి సారధ్యం వహించాలని కోరారు. బీసీలలో కులగణన వచ్చే దాకా పోరాటం ఆగదని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు పట్లూరి కృష్ణమోహన్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, కొంటూ సుమన్, బీసీ యువ నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

# అంబెడ్కర్ నగర్ కొత్త కాలానిలో బోరు ప్రారంభం



ఖానాపూర్ సెప్టెంబర్ 25(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణం అంబేద్కర్ నగర్ కొత్త కాలనీలో ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక కౌన్సిలర్ తెలియజేయడంతోబుధవారం ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ సహకారంతో ఖానాపూర్ మున్సిపాలిటీ నిధులనుండి మంజూరు అయిన నూతన బోరు మోటర్ ను ఈరోజు అంబేద్కర్ నగర్ కాలనీలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఈ సందర్భంగామాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో ఖానాపూర్ పట్టణంలోని వార్డులలో ఉన్న త్రాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాయకులు జన్నరపు శంకర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ నాయకులు కాలనీవాసులు మేదరి రాజేశ్వర్,గొర్రె గంగాధర్, మంగుడి సురేష్,దాసరి రాజేశ్వర్,చెట్టు పెల్లి మోహన్,మగ్గిడి రెడ్డి,దాసరి సురేందర్, మంగిడి నారాయణ,రాగం సతీష్, తదితరులు పాల్గొన్నారు

# షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు లోని పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణలో అవలంభిస్తున్న విధి విధానాలనుడిప్యూటీ మేయర్ తో కలిసి పరిశీలించిన..కార్పొరేటర్లు

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ సర్కిల్ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, మంజుల రఘునాథ్ రెడ్డి, మాధవరం రోజాదేవి రంగారావు లతో కలిసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ లో స్వచ్ఛ గ్రామంగా పేరొందిన మాఫ్లీనాంగ్ లో పర్యటించడం జరిగిందని, ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందిన మాఫ్లీనాంగ్ లో గ్రామస్తులు పరిశుభ్రత కోసం అనుసరిస్తున్న విధి విధానాల గురించి వారిని అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా మేఘాలయ, షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు లోని వివిధ ప్రాంతాలలో పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణలో అవలంభిస్తున్న విధి విధానాలను, పట్టణ అభివృద్ధి పద్ధతులు, పురపాలక సేవలపై అమలవుతున్నా ఉత్తమ పద్ధతులను సేకరించి, విజయవంతమైన పారిశుధ్య విధానాలను పరిశీలించి హైదరాబాద్ మహానగరంలో అమలు పరిచేందుకు తమవంతు కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా రెడ్డి తో పాటు




కార్పొరేటర్లు ఉప్పల పాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాస్ రావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, మాధవరం రోజా దేవి రంగారావు, షిల్లాంగ్ మున్సిపాల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా

### చైర్మన్ జగదీప్ ధనఖడ్ ఆమోదం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (తరణం ప్రతినిధి):బీసీ సంఘం నాయకుడు, ఏపీలోని వైసీపీ తరపున రాజ్యసభకు ఎన్నికైన ఆర్.కృష్ణయ్య తన పదవికి రాజీనామా చేశారు. సోమవారమే రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ను కలిసి రాజీనామా లేఖను అందజేయగా..మంగళవారం ఆయన ఆమోదం తెలిపారు. పదవీ కాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే కృష్ణయ్య రాజీనామా చేశారు. వైసీపీ నుంచి ఇటీవల రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంక టరమణారావు, బీద మస్తాన్ రావు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆర్.కృష్ణయ్య రాజీనామా చేశారు. దీంతో, వైసీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య 11 నుంచి ఎనిమిదికి తగ్గింది.జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణయ్య?ఆర్.కృష్ణయ్య తదుపరి అడుగు చర్చనీ యాంశమైంది. ఆయనను మోదీ ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ గా నియమించే అవకాశం ఉందని బీజేపీ వర్గాలలో ప్రచారం జరుగుతోంది. బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా కొత్త పార్టీ ఏర్పాటు చేయాలని రెండు రోజుల కిందట జరిగిన సమావేశంలో పలు బీసీ సంఘాలు ఆయన్ను కోరాయి. అంతకు ముందే బీజేపీ జాతీయ అగ్ర నేతలు ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించినట్లు ప్రచారం జరిగింది. ఆయనకు కీలక పదవి కట్టబెట్టడం ద్వారా తెలంగాణాలో బీసీ ఓటుబ్యాంకు మరింత పెంచుకోవచ్చన్న



అంచనాల్లో భాగంగా వారు ఆయనతో చర్చించినట్లు చెబుతున్నారు. కృష్ణయ్య జన్మదినం సందర్భంగా ప్రధాని మోదీ, అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఇది ఆయన్ను జాతీయ బీసీ కమిషన్ చైర్మన గా నియ మిస్తారనడానికి సంకేతాలని బీజేపీ వర్గాలు అంటున్నాయి.

# త్వరలో శేరిలింగంపల్లిలో ఉప ఎన్నికలు

### పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోం..కేటీఆర్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (తరణం ప్రతినిధి):సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన హైడ్రాతో పేదల బతుకులు రోడ్డు పాలవుతున్నాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. సీఎం అన్న తిరుపతి రెడ్డికి ఒక న్యాయం పేదలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న కట్టడాల నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకునే ధైర్యం సీఎంకు ఉందా అని సవాల్ విసిరారు. కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నాయకులు, కార్యకర్తలతో సమావేశమ య్యారు. ఈ నిర్మాణాలకు నాడు అనుమతులు ఇచ్చింది కాంగ్రెస్సే అని విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చుతామంటే ఒప్పుకునేది లేదని, వారికి బీఆర్ఎస్ అండగా నిలు స్తుందని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పంచుకొని దోచుకుంటోందని ఆరోపించారు. మాదాపూర్ లో తిరుపతి రెడ్డి కమీషన్ ల దుకాణం తెరిచినట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే చెప్పారన్నారు. శేరిలింగం పల్లిలో ఉప ఎన్నిక ఖాయ మని, బీఆర్ఎస్ గెలుపు పక్కా



అని కేటీఆర్ దీమాగా చెప్పారు. హైదరాబాద్ లోకాంగ్రెస్కు ఓట్లు రానందునే రేవంత్ రెడ్డి పగబట్టారని, ఆటో డ్రైవర్లు, బస్తీ వాసులు, పేదలపై కక్ష్యకట్టారని వ్యాఖ్యానించారు. తిరుపతి రెడ్డికి అన్ని భద్రతలు కల్పించారని, బీఆర్ఎస్ వారు అడుగుతున్నారని నోటీసు నాటకమాడి స్టే తెచ్చు కున్నారన్నారు. 'గరీబోళ్లు తమ ఇళ్ల నుంచి పుస్తకాలు, సామాన్లు తీసుకునే సమయం ఇవ్వడంలేదు. ఇళ్లను నిర్లక్ష్యంగా కూల్చేస్తూ పేదవాని బతుకును రోడ్డున పడేస్తున్నారు. మనం నిర్మాణాలు చేపడితే ఈయన విధ్వంసం చేస్తున్నారు. మనం డబుల్ బెడ్రూమ్లు, ఫ్లైఓవర్లు, ఎస్టీపీలు కడితే ఈయన తొమ్మిది నెలల పాలన బెదిరింపులు, కూలగొట్టడాలు, బ్లాక్మెయిళ్లతో సాగింది. సినీనటుడు నాగార్జునకు సంబంధించిన కన్వెన్షన్ సెంటర్ ను కూల్చేశారు. మంచిదేగానీ దాని నిర్మాణానికి అనుమతి ఇచ్చింది కాంగ్రెస్ వారు కదా? వారిపై చర్యలు తీసుకోగలరా? నాగార్జునకు నోటీసులు ఇస్తే, కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. పట్నం మహేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్లను కూల్చగలరా?' అని అన్నారు. ఈ కార్యక్రమంలో మరబోయిన రవి యాదవ్, దొంతి రాము, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్, రామకృష్ణ గౌడ్, శేఖర్ గౌడ్, మదీనా గూడ మల్లేష్, శేరిలింగంపల్లి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికిధన్యవాదములు తెలిపిన..రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, విద్యార్థి నాయకులకు, బిఆర్ఎస్ అభిమానులకు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ..పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిధిగా పాల్గొని నాయకుల కు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడు కుంటుందని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని ఏలాంటి ఇబ్బందులు ఎదురైన పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతి రాము, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు





తదితరులు పాల్గొన్నారు.

# ఊబిట్ బిట్కాయ్ న్ క్రిప్టో కరెన్సీ దర్యాప్తులో మరో ముందడుగు ముగ్గురు ఉపాధ్యాయుల అరెస్ట్

### ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల




నిర్మల్ సెప్టెంబర్ 25(తరణం బ్యూరో )ఊబిట్ క్రిప్టోకరెన్సీ మోసం కేసులో కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా బాధ్యులైన ముగ్గురు ఉపాధ్యాయులను అరెస్టు చేసినట్లు ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు కేసులో గణనీయమైన పురోగతిలో, నిర్మల్ పోలీసులు మోసపూరిత పథకాన్ని ప్రచారం చేయడంలో ప్రత్యక్షంగా పాల్గొన్న, పెట్టుబడిదారుల నుండి డిపాజిట్లు సేకరించిన మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ అరెస్టులు క్రిప్టోకరెన్సీ–లింక్డ్ మల్టీ–లెవల్ మార్కెటింగ్ (యం ఎల్ యం ) మోసాలకు కారణమైన నెట్ వర్కను నిర్వీర్యం చేయడంలో ముందడుగు వేసింది అని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అన్నారు అరెస్టయిన వారిలో దాసరి రమేష్ టీచర్ ప్రైమరీ స్కూల్ , కన్నాపురం,కడం మండలం .బొమ్మిడి ధనుంజయ టీచర్ ప్రైమరీ స్కూల్ ,సోనాలా బోత్ మండలం కిరామ్ వెంకటేష్ ,టీచర్ దివ్య నగర్ నిర్మల్ లు ఉ న్నారని తెలిపారు అరెస్టయిన వ్యక్తులు ఉబైట్ క్రిప్టోకరెన్సీ పథకాన్ని ప్రచారం చేయడంలో అధిక రాబడుల తప్పుడు వాగ్దానాలతో మోసపూరిత పెట్టుబడిదారులను ప్రలోభపెట్టడంలో కీలక పాత్రధారులన్నారు ఈ వ్యక్తులు మోసపూరిత పిరమిడ్ పథకాన్నివిస్తరించడంలో పాల్గొనేవారిని నియమించడంలో నిధులను సేకరించడంలో క్రియాశీల పాత్ర పోషించారని విచారణ లో రుజువైందిఅన్నారు పథకం వెనుక ప్రధాన కుట్రదారు బ్రిజ్ మోహన్ సింగ్ అని వెలుగులోకి వచ్చింది. భారతదేశం అంతటా పెద్ద సంఖ్యలో ప్రజలను మోసం చేసిన ఈ స్కామ్‌ను ఆర్కెస్ట్రేట్ చేయడంలో ఇతను పాల్గొన్నాడన్నారు ఇతనికి మోసపూరిత కార్యకలాపాల చరిత్ర ఉందని, దేశంలోని వివిధ ప్రాంతాల్లో అనేక కేసులు నమోదయ్యాయని దర్యాప్తు అధికారులు గుర్తించారు. అతని క్రిమినల్ నెట్‌వర్క్ క్రిప్టోకరెన్సీ పెట్టుబడుల ముసుగులో పెట్టుబడిదారుల నమ్మకాన్ని వమ్ము చేయడం జరుగుతుందని ఎస్పీ చెప్పారు బ్యాంకు ఖాతాల స్తంభనకొనసాగుతున్న విచారణలో భాగంగా, నిర్మల్ పోలీసులు మోసపూరిత పథకంతో ముడిపడి ఉన్న 11 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసారు. కుంభకోణంలో పాల్గొన్న ఆర్థిక లావాదేవీలను పోలీసులు ట్రాక్ చేస్తూనే ఉన్నందున, అదనపు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసే ప్రక్రియ ఆస్తుల గుర్తింపు ప్రస్తుతం కొనసాగుతోందని వివరించారు నిధుల దుర్వినియోగాన్ని నిరోధించడంలో బాధితుల సొమ్ముకు భద్రత కల్పించడంలో ఈ దశ కీలకమైనదనిఅన్నారు కుట్రదారుల అంతర్జాతీయ సమావేశాలుఇటీవల అరెస్టయిన కొంతమంది వ్యక్తులతో సహా గత ఎనిమిది నెలలుగా రహస్య సమావేశాలు నిర్వహించేందుకు నాలుగు వేర్వేరు దేశాలకు వెళ్లినట్లు విచారణలో తేలిందని ఎస్పీ తెలిపారు మోసపూరిత పథకం యొక్క పరిధిని విస్తరించడానికి పెట్టుబడిదారులను మోసగించే నెట్ వర్క్ ను బలోపేతం చేయడానికి ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉందని,ఈ కేసు యొక్క అంతర్జాతీయ ప్రమాణాలు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని మరింత సమాచారాన్ని సేకరించేందుకు అధికారులు సంబంధిత ఏజెన్సీలతో సహకరిస్తున్నారని తెలిపారు బాధితులునిర్భయంగా ముందుకు వచ్చి తమ స్టేట్‌మెంట్‌లను అందించాలని నిర్మల్ పోలీసులు కోరుతున్నారు. బాధితులు రికవరీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు పోలీసులు తమను సంప్రదించే వరకు వేచి ఉండకుండా, స్వచ్ఛందంగా చట్ట అమలును సంప్రదించడం బాధితులకు మంచిదని పోలీసు అధికారులు చెప్పారు. బాధితులు దర్యాప్తులో కీలక పాత్ర పోషిస్తారని చివరికి వాళ్లు కోల్పోయిన పెట్టుబడులను తిరిగి పొందవచ్చని ఆశాబావం వ్యక్తం చేశారు చట్టపరమైన చర్య రికవరీ ప్రక్రియపునుకుంటామన్నారు మోసపోయిన సొమ్మును రికవరీ చేసి నిజమైన యజమానులకు తిరిగి ఇచ్చేలా అన్ని చట్టపరమైన విధానాలను అనుసరిస్తామని నిర్మల్ పోలీసులు ప్రజలకు హామీ ఇచ్చారు సాధ్యమైనంత ఎక్కువ డబ్బును రికవరీ చేయాలనే లక్ష్యంతో, భారతదేశంలో విదేశాలలో ఉన్న కుట్రదారుల ఆర్థిక ఆస్తులను గుర్తించడంపై దర్యాప్తు దృష్టి సారించిందని అన్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని క్రిప్టోకరెన్సీ పెట్టుబడులకు సంబంధించి ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకుచెప్పాలని అన్నారు ఈ మోసానికి పాల్పడిన వారందరినీ న్యాయస్థానం ముందుఉంచి బాధితులకుతగిన పరిహారం అందేలా చూడడానికి చట్ట అమలు సంస్థలు కట్టుబడి ఉన్నాయన్నారు ౦రింతగా సమాచారం కోసం లేదా ఊబిట్ కేసుకు సంబంధించిన ఏవైనా వివరాలను నివేదించడానికి, బాధితులు సంబంధిత వ్యక్తులు నేరుగా ఎస్పి నిర్మల్ ని సంప్రదించాలని కోరారు నిర్మల్ పోలీసులు ఆర్థిక మోసాలకు వ్యతిరేకంగా పోరాడటానికిప్రజల ప్రయోజనాలను కాపాడటానికి అంకితభావంతో పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు తన నేతృత్వం లో ఈ ప్రత్యేక టీం పనిచేస్తుందని అన్నారు దర్యాప్తు అధికారి అవినాష్ కుమార్ సహ అధికారులు, ఇన్స్పెక్టర్ గోపీనాథ్, ఎస్సై లు లింబాద్రి, దేవేందర్, ఎం. రవి, సాయి కృష్ణ, గౌస్ లను ఎస్పి జానకి షర్మిల ప్రశంశించారు.

# కాంగ్రెస్ గూటికి మాజీ పార్లమెంటు సభ్యులు..ఆర్ కృష్ణయ్య



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (తరణం ప్రతినిధి): హైదరాబాద్ రాజ్యసభ సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవితో బుధవారం భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించి నట్లు సమాచారం. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన ఆర్.కృష్ణ య్య మంగళవారం తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో విద్యానగర్ లోని ఆర్, కృష్ణయ్య, నివాసానికి వెళ్లిన ఎంపీ మల్లు రవి, కృష్ణయ్యను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించినట్లు బీసీ సంఘం సంక్షేమ నాయకులు చెబుతున్నారు. మల్లు రవి ఆర్,కృష్ణయ్యతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించు కుంది, కాంగ్రెస్ పార్టీలోకి ఆర్.కృష్ణయ్య చేరే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువ డుతున్నాయి.

# పండిట్ దిన్ దయాల్ జయంతి




ఖానాపూర్ సెప్టెంబర్ 25(తరణం బ్యూరో )పండిత్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో మెడికల్ క్యాంపు బుధవారం నిర్వహించారు ఇందులో బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, బీజేపీ జిల్లా నాయకులు పడాల రాజశేఖర్,సతీష్ రావు దేశ్ పాండే, కస్తూరి మహేష్.గడ్డి సురేష్ . పెద్దులు అంగన్వాడీ టీచర్ గాంధ్యాల చంద్రాని . ఆశా కార్యకర్త లు గుమ్మాల భారతి .భాగ్య కాలనీ వాసులుతదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినీ చితకబాది ఆసుపత్రి పాలుచేసిన ఉపాధ్యారాయులిని సస్పెండ్ చేయాలి

### -ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు అభినయ్ కుమార్.




కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -25-(తరణం విలేఖరి)-కడపజిల్లా బద్వేల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మహిమ అనే విద్యార్థిని వసంతరాణి అనే ఉపాధ్యాయురాలు ఇష్టానుసారంగా కొట్టడంతో విద్యార్థిని అనారోగ్యానికి గురిఅయ్యి కడప రిమ్స్ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, వారి బృందం చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించడం జరిగింది. సమాచారం అడుగగా పాఠశాల తరగతిగదిలో ఉన్న విద్యార్థి క్లాస్ వింటుంటుడగా, వేరే తరగతి గదిలోంచి వచ్చిన ఓ విద్యార్థి అవసరమైన సామాగ్రి వస్తువులు అడుగగా నా దగ్గర లేవు అని చెప్పడం జరిగిందని, అదే తరగతిలో ఉన్న ఉపాధ్యాయురాలు చూసి నాకు చెప్పకుండా మీ ఇద్దరూ ఎలా మాట్లాడతారు అంటూ మహిమ అనే విద్యార్థిని కిందకివంచి తన ఇష్టం వచ్చినట్లు వెనుక వీపు భాగం పైన కొట్టారని, కొట్టడంతో గుండె ఊపిరి ఎక్కువగా కొట్టుకోవడంతో హార్ట్ స్ట్రోక్ వచ్చేంత స్థితికి దారికి తీసిందని. ఆరోగ్యం విషమంగా ఉ ందని వారన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యార్థి ప్రాణాలతో చెలగాటం ఆడవలసిన అవసరం ఏముందని, అలాగే విద్యార్థులకు విద్యను బోధించే ఉ పాధ్యాయులే ఇలా విద్యార్థులను భయభ్రాంతులకు, అనారోగ్యాలకు గురిచేస్తే భవిష్యత్తులో విద్యార్థులు ఏ విధంగా చదువుకునే దానికి ముందుకు వస్తారని వారన్నారు. అంతేగాకుండా చదువుకునే స్వేచ్ఛను కోల్పోతారని వారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని గాయపడడానికి కారణమైన వసంత రాణి ఉ పాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పని చేయాలి

### జిల్లాకు కేటాయించిన 7 మంది ట్రైనీ ఎస్ఐ.లు

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




నిర్మల్ సెప్టెంబర్ 25(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లాకు కేటాయించిన ఎస్ఐ లు మర్యాదపూర్వకంగా జిల్లా డా.జి.జానకి షర్మిలని కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు కేటాయించబడిన ట్రైనీ ఎస్ఐ.లకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణకు మారుపేరు పోలీసు డిపార్ట్మెంట్, అలాంటి శాఖలో నియమితులైన మీరందరూ క్రమశిక్షణతో మెలగాలని, విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తూ, అన్నిరకాల డ్యూటీలను తెలుసుకోవాలని అన్నారు.మనకు విధులగూర్చి తెలిసినప్పుడే, సిబ్బందితో చేయించగలమని, ప్రతి పని గురించి తెలుసుకోవాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండి, ప్రజల ధన, మాన ప్రాణ రక్షణతో పాటు శాంతి భద్రతల రక్షణలో ముందుండాలనిఎస్పీ జానకి షర్మిల సూచించారు

# ఇది మంచి ప్రభుత్వం

### సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### రాష్ట్రంలో దుష్ట పాలన పోయి, ప్రజా పాలన కొనసాగుతుంది

### రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం




రాజంపేట/ నందలూరు. సెప్టెంబర్. 25 (తరణం ప్రతినిధి) కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని, సంక్షోభంలోనూ సంక్షే మాన్ని అందించే ప్రభుత్వం కూటం ప్రభుత్వం అని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు.బుధవారం రాజంపేట నియోజకవర్గ, నందలూరు మండలం,నూకినేనిపల్లి గ్రామపంచాయతీ, పరిధిలో నిర్వహించిన మంచి ప్రభుత్వం,ప్రజా దర్బార్ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యంపాల్గొన్నారు. అక్కడ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొని బాణసంచా పేలుస్తూ, గజ మాలలు వేసి ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అని నిరూపించుకుంటున్నారన్నారు.అవ్వ తాతల పెన్షన్ 4000,వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాది మంది పేదలకు ఆకలి తీర్చి అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ,ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ యాక్ట్ రద్దు,వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు కొనసాగుతున్నారన్నారు.కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పనిచేస్తున్నాయని తెలిపారు.నాడు పేదల రక్తంతో పరిపాలన చేసిన వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించి, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో పాలన సాగిస్తుందన్నారు.గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో మన రాష్ట్రం ఎంతో సంక్షోభానికి గురైందని తిరిగి మన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పలు సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకువచ్చారని, మునుముందు మిగతా పథకాలు అమల్లోకి రానున్నట్లు చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం గ్రామ ప్రజల దగ్గర నుంచి వినతి పత్రాలు తీసుకొని అతి తొందరలో వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు. అలాగే వెలుగు సిబ్బందికి కూడా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నందలూరు మండలం లో ఉన్నటువంటి టీడీపీ, జనసేన, బిజెపి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ రాజురా గ్రామాల్లో స్వచ్ఛత హి సేవ

### ఎంపీఓ రత్నాకర్ రావు

ఖానాపూర్ సెప్టెంబర్ 25(తరణం బ్యూరో ) ఖానాపూర్ మండలంలోని సింగాపూర్ రాజురా గ్రామపంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు రూపొందించినట్లు మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు తెలిపారు ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజల్ని మమేకం చేసి పారిశుద్ధ కార్యక్రమం తో పాటు పల్లె దవాఖాన నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు గ్రామ పరిసరాలు పరిశు ద్ధంగా ఉంటే ఎలాంటి వ్యాధులు సోకవని రత్నాకర్ రావు ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులతో పాటు అంగన్వాడి ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# సూపర్ 6 హామీల అమలులో చంద్ర బాబు ప్రభుత్వం సూపర్ ఫ్లాప్

### చంద్ర బాబు పాలనలో రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్లు అయింది.
### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,,యన్. డి. విజయ జ్యోతి.



కమలాపురం, సెప్టెంబర్ 24(తరణం విలేఖరి)చంద్రబాబు పాలనలో రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్లు అయింది అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు.సూపర్ 6 హామీల అమలులో చంద్రబాబు ప్రభుత్వం వైఫల్యానికి నిరసనగా ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కడప కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు పళ్లాలు, గరిటలతో శబ్దం చేస్తూ థాలీ భజావో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి, శ్రీమతి విజయ జ్యోతి మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం పాలనలో అప్పులు ఫుల్,అభివృద్ధి నిల్,సంక్షోభం లో సంక్షేమం అన్నారు.జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మాఫియా రాజ్యం చేసిందన్నారు.రాష్ట్రాన్ని అప్పుల,అరాచక,అవినీతి,మద్య,జూద,డ్రగ్,గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చిందన్నారు.అందువల్లనే గత ఎన్నికల్లో వైకాపా పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారు అన్నారు.చంద్ర బాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని,లేకపోతే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. యువతకు సంబంధించి నిరుద్యోగ భృతి హామీ,,విద్యార్థులకు సంబంధించి తల్లికి వందనం హామీ,రైతులకు సంబంధించి అన్నదాత సుఖీభవ హామీ,మహిళలకు సంబంధించి ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా,19 నుంచి 59 సంవత్సరాల మహిళలకు నెలకు రు 1500 ఆర్థిక సాయం,బిసి,యస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్ హామీలు అమలు చేయలేదన్నారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు టిడిపి కూటమి ఇచ్చిన సూపర్ 6 హామీల వల్ల టిడిపి కూటమి ఘన విజయం సాధించిందన్నారు. అధికారం లోకి వచ్చి 103 రోజులు అయినప్పటికీ సామాజిక ఫించన్ల పెంపు తప్ప మిగతా 5 హామీలు అమలు చేయలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం యువతను,విద్యార్థులను,రైతులను,మహిళలను,బిసి,యస్సీ,ఎస్టీ,ముస్లిం లను నమ్మించి మోసాగించిందని విరుచుకు పడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కడప నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి జకరయ్య, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలా ఉద్దీన్, వెన్నపూస మధు రెడ్డి, మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి, పాముల బ్రహ్మానంద రెడ్డి, ఇర్ఫాన్, చెప్పలి పుల్లయ్య, శ్యామలమ్మ, వెంకటరమణ, మల్లె%శీ% విజయ భాస్కర్ , సుశీల్ కుమార్ , హరి ప్రసాద్, కదిరి ప్రసాద్ గౌడ్, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నియోజకవర్గ యువజన అధ్యక్షులు మెరువ వంశీ యాదవ్, గంధం సునీల్ కుమార్, అన్వర్, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, హమీద్, కమల్, రహమ్మతుల్లా ఖాన్, నసీర్, అబిద్, బాబ్జీ, గంగయ్య, సుబ్బారెడ్డి, హాబీబుల్ల, అరుణ్ కుమార్, విక్కీ, పి.డి. సంజయ్ కాంత, ఉత్తన్న,మాష్,నాగరాజు, వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు లో నగరంలోని మాగుంట లేఅవుట్లో మాగుంట నివాసానికి చేరుకున్న మాగుంట పార్వతమ్మ పార్థివ దేహం

### -మాగుంట నివాసానికి చేరుకుని నివాళులర్పిస్తున్న పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు





నెల్లూరు సెప్టెంబర్ 25(తరణం బ్యూరో )మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

### బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షుడి బర్నేపల్లె రవికుమార్



మదనపల్లి సెప్టెంబర్ 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి ని ఘనంగా నిర్వహించారు. బుధవారం మదనపల్లె పట్టణ కమిటీ అధ్యక్షుడి బర్నేపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రాపటానికి పూల మాలలు వేసి ఘన నివాళిఅర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లె రవికుమార్ మాట్లాడుతూ అంత్యోదయ కు మరియు పేదల సేవ కు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం బీజేపీ పార్టీ కి ప్రేరణ ను ఇస్తూనే ఉంటుందన్నారు. ఒక అసాధారణమైన ఆలోచన పరుడి గా, మేధావి గా ఆయన ను అందరూ స్మరించుకోవడం జరుగుతొందని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లపల్లె ప్రశాంత్ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక వైభవం వెనుక మన మహర్షుల కృషి ఏంతో ఉందన్నారు. వారు తమ త్యాగాలతో జ్ఞానాన్ని మానవాళికి అందజేసి భౌతిక, ఆధ్యాత్మిక విలువలను ధర్మం పునాదిగా అభివృద్ధి పరిచారని, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్, భారతీయ జనసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ అధ్యక్షుడిగా భారతీయ దర్శనాన్ని ఇంటిగ్రల్ హ్యూమనిజం సిద్ధాంతం ద్వారా మరింత సుసంపన్నం చేశారని తెలిపారు. ఆకుల కృష్ణమూర్తి మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అతి సామాన్య కుటుంబంలో 1916 సెప్టెంబర్ 25న జన్మించి అసమాన్య వ్యక్తిగా ఎదిగారన్నారు. పాశ్చాత్య తత్వవేత్తలా పోకుండా వ్యక్తి, సమాజం లో సంబంధాన్ని సమగ్రంగా విశ్లేషించారు. సబ్‌కా సాత్ వికాస్, సబ్ కా విశ్వాస్‌భారత ప్రభుత్వం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవ దర్శనం తాత్విక సిద్ధాంతం ఆధారంగా అంత్యోదయ విధానం కింద నిరుపేదలకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, దీన్‌దయాళ్‌హొగ్రామ జ్యోతి యోజన ద్వారా ప్రతి గ్రామానికి కరెంట్ సరఫరా, దీన్ దయాళ్‌హొ కౌశల్ యోజన ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేస్తున్నది. ఈ కార్యక్రమం లో మదనపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి కోసూరి భవాని, బిజెపి సీనియర్ నాయకులు పూల నాగరాజు, భువనేశ్వర్ సత్య, వెంకటేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షులు కొండయ్య, మదనపల్లి పట్టణ యువమోర్చా అధ్యక్షులు సంతోష్, మదనపల్లి పట్టణ గిరిజన మోక్ష అధ్యక్షులు గణపతి, వెంకటేష్, శ్రీకాంత్, గోకుల్, దివాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దత్తతతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ

### మధ్యాహ్న భోజనం చేసే విధంగా పిల్లల కోసం డైనింగ్ హాల్ నిర్మాణం
### శరవేగంగా పురోగతిలో పనులు



మదనపల్లి సెప్టెంబర్ 25, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా దత్తతతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ పడుతోంది. సుమారు రెండు వేల మంది కి పైగా విద్యార్థిని,విద్యార్థులు కలిగి ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయటానికి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల ను సందర్శించిన శాసన సభ్యులు వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మరింత మందికి ఈ పాఠశాల ఆదర్శంగా నిలవాలన్న సదుద్దేశంతో దత్తత తీసు కొంటున్నట్లు ప్రకటించారు. మధ్యాహ్న భోజనం అందరు కలసి ఒకే చోట కూర్చొని తినే విధంగా పిల్లల కోసం డైనింగ్ హాల్ ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆ హామీని అమలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా ఏక కాలంలో 600 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు వేరు వేరు గా ఒకేచోట కలిసి కూర్చొని భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ నిర్మాణం రూపు దాల్చుతోంది. ప్రస్తుతం పునాదులు పూర్తి చేసి పిల్లర్ల నిర్మాణ పనులు కొనసాగు తున్నాయిని కాంట్రాక్టర్ పూల గంటి మల్లికార్జున స్పష్టం చేశారు. డైనింగ్ హాల్ నిర్మాణ పనులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్బారెడ్డి పర్యవేక్షి స్తున్నారు. శరవేగంగా పనులను పూర్తిచేసే విధంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నాణ్యతలో రాజీ పడకుండా పనులు కొనసాగిస్తున్నట్లు కాంట్రాక్టర్ చెప్పారు. త్వరలోనే పునాది లోపల మట్టితో కప్పి గోడల నిర్మాణం మొదలుపెట్టి పూర్తిస్థాయిలో నాణ్యతకు పెద్దపీట వేస్తూ పనులను పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఆహ్లాదకరంగా ఆరోగ్య కరమైన వాతావరణంలో భోజనం చేయటానికి డైనింగ్ హాల్ నిర్మాణం చేయడం పట్ల విద్యార్థులు ఉ పాధ్యాయుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు అందరు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితం కోసం ఎమ్మెల్యే చూపు తున్న చొరవ పట్ల తల్లి తండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్మాణ పనులపై చూపుతున్న శ్రద్ధకు అనూహ్య స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమం లో పూలగుంట్ల హరి పాల్గొన్నారు

# ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రధాన లక్ష్యం

### - శ్రీరామ్ ఎత్తిపోతల పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేశారు
### - వందరోజుల ప్రభుత్వ పాలనను ప్రజలకు వివరణ
### - శ్రీరామ ఎత్తిపోతల పథకము ద్వారా మండల వాసులకు తాగు సాగునీరు
### - ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి రెండవ పైపులైను నిర్మిస్తాం
### - రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చెమ్మర్తి జగన్ మోహన్ రాజు



ఒంటిమిట్ట సెప్టెంబర్ 25 తరణం విలేకరి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాజంపేట నియోజకవర్గ పార్లమెంటరీ అధ్యక్షులు జగన్మోహన రాజు బుధవారం ఒంటిమిట్ట గ్రామంలో పర్యటించారు. ఆయన గ్రామంలోని ఇంటింటి వద్దకు వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. వంద రోజులలో ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఆయన ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలతో కలిసి శ్రీరామ్ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒంటిమిట్ట కోదండ రామాలయమును తిరుపతి తిరుమల దేవస్థానం ఆధీనంలోనికి చేర్చా రవి తెలిపారు. ఒంటిమిట్ట కోదండ రామాలయమును అధికారికంగా ప్రకటించిన తర్వాత ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులను దర్శించుకోవడానికి విచ్చేయుచున్న భక్తులకు త్రాగునీటి కోసం, మరియు మండలంలో ఉన్న ప్రజలకు సాగునీటికి ఇబ్బంది లేకుండా శ్రీరామ్ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీటి అందే ప్రయత్నాన్ని చేపట్టారని అన్నారు. ఒంటిమిట్ట మండలం సస్యశ్యామలంగా ఉండాలన్న దృఢ సంకల్పంతో శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని 41 కోట్లతో ప్రారంభించారని వారు తెలిపారు. ఒక ఐదు సంవత్సరాల పరిపాలన కొనసాగించిన వైసీపీ ప్రభుత్వము నిర్వహణ ఖర్చులకు కూడా డబ్బులు ఇవ్వలేదని అన్నారు. ఇందులకు కారణంగా రామయ్య దర్శనానికి వచ్చే భక్తులు తమ సొంత అవసరాలను తీర్చుకొనడానికి కూడా నీటిని కొనేటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 100 రోజులలోనే మంచి చేయాలన్న గృహ సంకల్పంతో శ్రీరామ్ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట మండలాన్ని సస్యశ్యామలం చేయడానికి మరలా కృషి చేస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్వీర్యంగా ఉంచడంతో ఒంటిమిట్ట చెరువుకు ఒకసారిగా నీటిని పంపించడంతో పైపులు పగిలిపోయాయని అన్నారు. అయినా వాటిని రిపేర్ చేయించి మరలా నీటిని అందిస్తున్నామని వారు తెలిపారు. ప్రస్తుతం ఒంటిమిట్ట చెరువుకు నీరు వస్తూ ఉండడంతో బోర్లలో నీళ్లు వస్తూ ఉన్నాయని తెలిపారు. అధికారుల సూచనలను పాటించి రెండవ పైపులైను కూడా ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ పాలనలో చాలా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఇది ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 100 రోజులలోనే ప్రజలకు మేలు జరుగుతున్నాయని బాబు ప్రభుత్వాన్ని కొనియాడారు. రాష్ట్రం అప్పుల తడకలో ఉన్నప్పటికిని వృద్ధాప్య పెన్షన్లు గానీ, ఉద్యోగులకు జీతాలను గాని ఒకటవ తారీకు ఇస్తూ ఉన్నామని అన్నారు. పేదలకు పెన్షన్ 3000 రూపాయల నుండి 4000 రూపాయలకు పెంచడం,మెగా డీఎస్సీ ని నిర్వహించడం, మహిళలకు రుణ పరిమితినే ఐదు లక్షల నుండి పది లక్షల కు పెంచడము, దీపావళికి గ్యాస్ న ఉచితంగా ఇవ్వడం మరెన్నో పథకాలను చేపడుతూ ఉన్నారనిఅన్నారు. గత ప్రభుత్వంలో రేటును విపరీతంగా పెంచి నాణ్యతలేని మద్యాన్ని అందరికీ పంపిణీ చేశారని. తక్కువ ధరలతో నాణ్యమైన మద్యాన్ని అందించే ప్రయత్నాలు కూడా చేస్తూ ఉన్నారని వారు తెలిపారు. బ్రాండెడ్ మద్యనే కేవలం 99 రూపాయలకే అందిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కలుగత కార్పొరేషన్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, లాయర్ రామదాసు,డాక్టర్ శివకుమార్, ఓబినేని గురవయ్య, మామిళ్ళ శ్రీహరి, మోదుగల నరసింహులు, మన్నూరు కిట్టయ్య, మాజీ ఎంపీటీసీ సుభాన్, చాన్ భాష, రివెళ్ల బాలమునయ్య, పత్తి కృష్ణ, హరినాథ్ రెడ్డి, రఘురామిరెడ్డి, రహమతుల్లా, శివారెడ్డి,బాలరాజు శివరాజు, పత్తి కృష్ణ, బీసీ నాయకులు సుంకేసుల చౌదయ్య, మండల పరిధిలోని టిడిపి నేతలు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు

ఒంటిమిట్ట సెప్టెంబర్ 25 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని బిజెపి కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ఆధ్వర్యంలోబిజెపి సిద్ధాంతకర్త అంతోదయ స్ఫూర్తి ప్రదాత ఆయన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఖండ కార్య వాహక్ వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమైన రాజకీయ నాయకుడు తన చివరి శ్వాస వరకు భరతమాత సేవకే అంకితమై పని చేసిన గొప్ప మానవతావాది ఏకాత్మతా మానవతా వాళ్ళ సిద్ధాంతకర్త అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత ఆయన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు.సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి తొలి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి అని “ ఆంత్యోదయ “ ప్రేరణతో భారత సమగ్రాభివృద్ధికై కృషి చేసిన స్ఫూర్తిప్రదాత 'పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ' లుఅన్నారు వారి స్ఫూర్తితో గానే గతంలో వాజ్ పాయ్ ప్రభుత్వం గానీ నేడు నరేంద్ర మోడీ గారు ప్రభుత్వం గానీ దేశంలో చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పనిచేస్తున్నాయని దీనంతటికీ వారి స్ఫూర్తి ప్రధాన కారణమని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు పాటూరు గంగిరెడ్డి వెంకటరమణ రాజు ప్రతాప్ రెడ్డి ప్రసాద్ అడ్వకేట్ రామదాసు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రయోజనాలే టిడిపి లక్ష్యం

- జిల్లా పరిషత్ కాంప్లెక్స్ ప్రారంభం చేసిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,
- అతిథులుగా కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిలు,
- విశిష్ట అతిధిగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ,
- అతిధిగా రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,




కడప సెప్టెంబర్ 25 – ( తరణం విలేఖరి )పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజా ప్రయోజనాలే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని రాష్ట్ర రోడ్డు రవాణా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేద వర్గాలతోపాటు అన్ని వర్గాల ప్రజలకి సమన్యాయం జరిగేటట్లు ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళుతున్నారని ఆయన తెలిపారు. కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి , రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి లు మాట్లాడుతూ వృద్ధులకు,వికలాంగులకు పెన్షన్ లతోపాటు నిరుపేదల కడుపు నింపేందుకై అన్న క్యాంటీన్లు కూడా టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ నూతన ఉచిత ఇసుక పాలసీ తో పాటు మద్యం పాలసీలను కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాజంపేట ఎమ్మెల్యే ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి టిడిపి నాయకులు కే ,అమర్నాథ్ రెడ్డి ,లోమడ మనోజ్ కుమార్ రెడ్డి ,షబ్బీర్ సగిలి శశిభూషణ్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో జి రమణారెడ్డి ,రూరల్ డెవలప్మెంట్ ఏఈ నిసార్ అహ్మద్ ,టిడిపి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహిసేవా కార్యక్రమంలో భాగంగా కడప నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దాలి

-స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
-జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి,
కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి






కడప సెప్టెంబరు,25 (తరణం బ్యూరో) :-స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, కడప నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి లు సంయుక్తంగా పేర్కొన్నారు.బుధవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక రాయచోటి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద స్వచ్ఛతాహి సేవ సైకిల్ ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ నేటితోపాటు కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి, టిడిపి పోలీట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ సైకిల్ ర్యాలీని కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను జరుపుకుంటున్నామన్నారు. అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతాహి సేవ ముగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగా ప్రతిరోజు ఒక అంశంపై జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహించుకుంటూ ముందుకెళ్తున్నామని అన్నారు. కడప శాసనసభ్యులు, నగరపాలక సంస్థ కమిషనర్ వారి ఆధ్వర్యంలో కడప నగరంలో పెద్ద ఎత్తున సైకిల్ ర్యాలీని నిర్వహించుకోవడం జరుగుతోందని దీనివల్ల ప్రజల్లో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై పరిశుభ్రతపై అవగాహన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు సూచనలను పాటిస్తూ స్వచ్ఛ కడప ను సాధించే దిశగా ప్రయత్నం చేయుటకు ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రత తోపాటు పరిసర ప్రాంతాలను, నగరాన్ని జిల్లాను పరిశుభ్రంగా ఉంచుకొని రాష్ట్రంలో కడప జిల్లా స్వచ్ఛ కడప గా తీర్చిదిద్దుకుంటూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇంటిలోని వ్యర్థ పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నగర పాలక సంస్థ ఏర్పాటుచేసిన వ్యర్థ సేకరణ బుట్టలలో వేయాలని అన్నారు. కడప నగరాన్ని, జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో స్వచ్ఛ కడప గా పేరు తీసుకురావాలని అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నగరంలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహించినందుకు కడప శాసనసభ్యులకు, కడప నగరపాలక సంస్థ కమిషనర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి మాట్లాడుతూ దేశానికి అత్యంత అవసరమైనది స్వచ్ఛభారత్ అన్నారు. గౌరవ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛమైన భారతదేశం కోసం పిలుపునిచ్చారని అన్నారు. అలాగే స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 పేరుతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వచ్చి ఒక మిషనరీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని అన్నారు. అందులో భాగంగా దేశంలో గాని, రాష్ట్రంలో గాని మొక్కలు నాటడం, దానితోపాటు ప్లాస్టిక్ ని వ్యతిరేకిస్తూ రద్దు చేయాలని అన్నారు. మనమందరం క్లీన్ అండ్ గ్రీన్ నగరాన్ని తయారు చేసుకోవాలన్న నినాదంతో దేశం మొత్తం పై కార్యక్రమాలను జరుపుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే కడప నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తూ, రాయచోటి రోడ్డు వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేయడం జరుగుతోందన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని కడప నగరాన్ని స్వచ్ఛ కడపగా మార్పుని త్వరగా తెచ్చుకునే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రజలు తమ ఇంటిలో ఉన్న వ్యర్థ పదార్థాలను, ప్లాస్టిక్ కవర్లను మురికి కాలువల లో వేయరాదన్నారు. చిన్నపాటి వర్షం వస్తే కాలువల నుండి మురికి నీరు పోయే పరిస్థితి లేక తిరిగి ఆ మురికి నీరు మనపైకే దాడి చేసే విధంగా పరిస్థితి వస్తుందని అన్నారు. దానివల్ల అపరిశుభ్రత అనేది మనకే వస్తుందని అన్నారు. మనలో మనం మార్పు చెంది స్వచ్ఛమైన కడపను తెచ్చుకోవాలని అందుకు ప్రజల నుండి పూర్తి సహకారం ఉండాలని లేకుంటే ఇది అసంభవమని అన్నారు. ప్లాస్టిక్ ని వాడటం మనం పూర్తిగా నిషేదించాలన్నారు. అందుకు సంబంధించి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలతోపాటు ముందుకెళ్తున్నామన్నారు. త్వరలో అంగళ్లలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరుగుతుందని ప్రత్యామ్నాయంగా క్లాత్ కవర్లను తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన క్లాత్ కవర్లను అతి తక్కువ ధరతో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కొనుగోలు నిమిత్తం అంగళ్లకు వెళ్లే సమయంలో సొంతంగా బ్యాగులను తీసుకొని వెళ్లాలని, అవసరమైన వస్తు సామాగ్రిని తీసుకువెళ్లాలని అన్నారు. అలాగ చేస్తేనే కడప నియోజకవర్గాన్ని త్వరగా క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకోవచ్చునన్నారు. మనమందరం చేయి చేయి కలిపి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగస్వాములై ముందుకెళ్లాలన్నారు. నగరాన్ని రాష్ట్రంలోనే మంచి నగరంగా తయారు చేసుకోవాలని తల ఎత్తుకు తిరిగేలా తయారు కావాలన్నారు.టిడిపి పోలిట్ బ్యూరో శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న స్వచ్ఛతాహి సేవ ర్యాలీని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామాలు నగరాలు స్వచ్ఛంగా ఉండాలని క్లీన్, గ్రీన్ గా ఉండాలని అన్నారు. ఎక్కడ వ్యర్థాలుగాని, చెత్తాచెదారాలను వేయకుండా క్రమ పద్ధతిలో పరిసరాలను పరిశుభ్రంగా కాపాడుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత కడపగా తయారుచేయాలని గ్రీన్ కడపగా తయారు చేయాలని అన్నారు. క్లీన్, గ్రీన్ కడప గా తయారు చేస్తే కడపకు కేంద్రం నుండి నిధులు అందుతాయని అన్నారు. కేంద్రం నుండి నిధులు అందితే కడప నగరాన్ని అతి సుందరంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వంలో అభివృద్ధి మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు అవకాశం ఉందన్నారు. ప్రజలు కూడా ఈ విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకొని అవగాహన పొంది స్వచ్ఛ కడప గా తయారు చేయుటలో భాగస్వామ్యం కావాలని అన్నారు.తొలుత స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీని కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ రాయచోటి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి ఊటుకూరు మీదుగా పులివెందల రింగ్ రోడ్డు వరకు కొనసాగి ముగిసింది. తదనంతరం కడప కన్వెన్షన్ హాల్ వద్ద జిల్లా కలెక్టర్ శివ శంకర్ నేటితోపాటు కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి, టిడిపి పోలీట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి మొక్కలు నాటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారుస్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పలువురి అభిప్రాయాలు కాలుష్యం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని, అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని అన్నారు పర్యావరణం లేక అనేక ఇబ్బందులు అనర్థాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి ఎలాంటి విపత్తులు జరగకుండా ఉండాలని చెప్పారు. దేశ ప్రధాని ఆదేశాల మేరకు పర్యావరణాన్ని కాపాడి వాతావరణం సహకరించేలా స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసుకోవాలన్నారుఎం సతీష్, మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోమొక్కలు నాటడం వల్ల చాలా సంతోషంగా ఉందని ముందు తరాల వారికి ఆస్తులు ఇస్తున్నామనే గాని జీవించడానికి మంచి వాతావరణాన్ని పర్యావరణాన్ని ఇవ్వాలంటే మొక్కలు నాటాలని అలాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గాయత్రి,సచివాలయ ఉద్యోగిఈ కార్యక్రమంలో కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఓవై నందన్, అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, డి ఎస్ డి ఓ జగన్నాథ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, నగరపాలక సంస్థ సిబ్బంది, నేతలు తదితరులు పాల్గొన్నారు

# సంక్షోభంలోనూ సంక్షేమం,అభివృద్ధి అందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్
పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య

సిద్ధవటం సెప్టెంబర్ 25(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సంక్షోభంలోనూ సంక్షేమం,అభివృద్ధి అందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్,పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్యలు అన్నారు. బొగ్గిడివారిపల్లి పంచాయతీ గ్రామ సచివాలయంలో బుధవారం సాయంత్రం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లు పునప్రారంభించడం జరిగిందన్నారు.జగన్ అనే దుర్మార్గుడు పేదల కడుపు కొట్టి అన్నా క్యాంటీన్లు తీసివేశారని తెలిపారు. కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ తొలి సంతకం చేశారన్నారు. స్థానిక సంస్థల కు 1452 కోట్లు నిధులు విడుదల చేసి పంచాయతీలకు ప్రాణం పోశారన్నారు.స్థానిక సంస్థల నిధుల కోసంతాను ఎన్నో సార్లు ధర్నాలు చేశామని తెలిపారు. ఎంపిడిఓ జవహర్ బాబు ను తమ గ్రామానికి నిధులు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య మాట్లాడుతూ ఇది కూటమి ప్రభుత్వం కాబట్టి జనసేన బిజెపి,టిడిపి నాయకులను కార్యకర్తలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం, ఏర్పాటైన వెంటనే 7000 రూపాయలు ఒకేసారి పెన్షన్ ఇవ్వడం పెన్షన్ వల్ల పింఛనుదారుల ముఖంలో చిరునవ్వులు చూసామన్నారు.పేదల కడుపు నింపేందుకు ఐదు రూపాయలతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి జయసింహను శాలువాతో సత్కరించారు,.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయసింహ ఎంపీడీవో జవహర్ బాబు సెక్రటరీ సుజాత, వర్క్ ఇన్స్పెక్టర్ చెన్నయ్య,సర్పంచి పులి చంద్రకళ, టిడిపి నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి, వీరనాల రామచంద్ర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు ను స్వాగతించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

కమిటీకి అభినందనలు
ప్రజల పక్షాన నిలవాలని సూచన

మదనపల్లి సెప్టెంబర్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు ను ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్వాగతించారు. అలాగే కమిటీ సభ్యులకి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. మదనపల్లె ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు ప్రజల పక్షం వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం మదనపల్లె లో ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ పేరుతో నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసి, కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు నక్కింటి మోహన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సన్మానించారు. ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు నక్కింటి మోహన్, అధ్యక్షుడు నక్కింటి రవీంద్ర, ప్రధాన కార్యదర్శి యుగంధర్, కోశాధికారి ఎం.శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు నానబాల కుమార్, పి.మధుకర్, సహాయ కార్యదర్శులు ఈశ్వర్ రెడ్డి, సభ్యులు శ్రీనివాసులు రెడ్డి,



అశోక్ కుమార్ ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభినందనలు తెలిపారు. పాత్రికేయుల సమస్యల పైన నిరంతరం కృషి చేసే మదనపల్లె విలేఖరులకు అండగా వుంటామని హామి ఇచ్చారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.